# హుస్నాబాద్‌లో రంగవల్లుల సందడి

**ముగ్గుల పోటీల్లో మురిసిన మహిళాలోకం**
**మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు 20 వార్డుల్లో అట్టహాసంగా నిర్వహణ**
**పాల్గొన్న ప్రతి ఒక్కరికీ బహుమతుల ప్రదానం.. 6న పట్టణ స్థాయి పోటీలు**
**పండుగ శోభతో వెలిగిపోయిన పురవీధులు**
**పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజాప్రతినిధులు, నాయకులు**



హుస్నాబాద్,జనత న్యూస్: హుస్నాబాద్ పట్టణంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. పండుగను పురస్కరించుకుని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు పట్టణంలోని 20 వార్డుల్లో శనివారం ముగ్గుల పోటీలను అట్టహాసంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఇంటి ముంగిట రంగురంగుల రంగవల్లులను తీర్చిదిద్దడంతో హుస్నాబాద్ పట్టణం పండుగ శోభతో మురిసిపోయింది. పోటీల్లో పాల్గొన్న మహిళలందరినీ ప్రోత్సహిస్తూ కాంగ్రెస్ పార్టీ వార్డు ఇన్చార్జీలు వారికి ప్రత్యేక బహుమతులను అందజేశారు. ప్రతి వార్డు నుంచి ప్రతిభ కనబరిచిన ఐదుగురు చొప్పున విజేతలను ఎంపిక చేశామని, వీరికి ఈ నెల 6వ తేదీన హుస్నాబాద్ పట్టణ స్థాయిలో తుది ముగ్గుల పోటీలు నిర్వహిస్తామని నిర్వాహకులు ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, మున్సిపల్ కమిషనర్ టి.మల్లికార్జున్ గౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ రవీందర్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నాయిని రజిత, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి చిత్తారి రవీందర్, జేఏసీ కో కన్వీనర్ మేకల వీరన్న యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బిక్యా నాయక్ పాల్గొన్నారు. అలాగే మాజీ కౌన్సిలర్లు వల్లపు రాజు, భూక్య సరోజన, పున్న లావణ్య సది, కోమటి స్వర్ణలత సత్యనారాయణ, మేదరవేని శ్రీనివాస్, దండి లక్ష్మి, వార్డు ఇన్చార్జులు బోనగిరి రజిత, బూరుగు లతా కిష్ట స్వామి, పిల్లి తిరుపతి, కాశ వేణి సాంబరాజు, పూదరి వరప్రసాద్, కేశవేణి రమేష్, పచ్చిమట్ల శ్రీకాంత్, మైదం శెట్టి వీరన్న, వైద్యం కిరణ్ కుమార్, అలవోజు రవీందర్, బోయిని కమలమ్మ, సావుల రాజయ్య, బత్తుల రవీందర్, గుర్రాల సంజీవరెడ్డి, నాయకులు వి.వి. రమణ, ఎండి హసన్, మార్క అనిల్ కుమార్ గౌడ్, మెప్మా ఆర్పీలు, పట్టణ మహిళలు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఆధ్యాత్మిక శోభ..

**ఘనంగా చండీ హోమం, అభిషేకాలు**
**అన్నప్రసాద వితరణ చేసిన పచ్చిమట్ల రవీందర్ గౌడ్ సుమలత దంపతులు**



హుస్నాబాద్,జనత న్యూస్:సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని పురాతన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం శనివారం ఆధ్యాత్మిక చైతన్యంతో విరాజిల్లింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ ముఖ మండపం నందు వివిధ విశేష పూజా కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఆరుద్ర నక్షత్రం, పౌర్ణమి తిథిని పురస్కరించుకొని ఉదయం నుంచే ఆలయంలో వేద మంత్రోచ్చారణలు మారుమోగాయి. తొలుత లోకకళ్యాణార్థం మహాగణపతి పూజతో కార్యక్రమాలను ప్రారంభించి, అనంతరం అమ్మవారికి పంచామృత అభిషేకం, ఆరుద్ర నక్షత్రం సందర్భంగా శివుడికి ప్రత్యేక అభిషేకాలను శాస్త్రోక్తంగా జరిపారు. ప్రతి పౌర్ణమికి ఆనవాయితీగా నిర్వహించే చండీ హోమాన్ని భక్తిశ్రద్ధలతో పూర్తి చేసి, మహా నివేదన సమర్పించారు. ఈ ఆధ్యాత్మిక వేడుకలో భాగంగా నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ సుమలత దంపతులు అన్నప్రసాద వితరణ చేశారు.అలాగే చిత్తారి రవీందర్ పద్మ దంపతులు ప్రసాద వితరణ గావించారు. హోమ క్రతువులో ఆకుల వెంకన్న రజిత, మాజీ చైర్మన్ పూదరి లక్ష్మీనారాయణ అరుణ, గరిగే లక్ష్మీ నరేందర్ కుమార్ నీరజ (సుల్తానాబాద్), కొట్టే సాయి కృష్ణ సాయి దీవన తదితరులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.ఆలయ కార్యనిర్వహణాధికారి పి. కిషన్ రావు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో బొలిశెట్టి శివయ్య, పూదరి చంద్రమౌళి గౌడ్, పూదరి రవీందర్ గౌడ్, పెరుమాండ్ల మల్ల గౌడ్, నర్సాగౌడ్ పాల్గొన్నారు. అర్చకులు తాటికొండ పరమేశ్వర్ శర్మ, కొత్తకొండ దేవస్థాన అర్చకులు టి. వినయ్ శర్మ, ఎం. శివకుమార్, శశాంక్ భరద్వాజ్, శ్రవణ్ కుమార్, నీల కుమారస్వామి, పున్న హనుమంతు, గీకురు రమేష్, వీర రాజు తదితర సిబ్బంది, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# సుందరగిరిలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

**సామాజిక మార్పుకు ఆమె స్ఫూర్తిప్రదాత**
**సర్పంచ్ జంగ శిరీష రమణారెడ్డి**



చిగురుమామిడి, జనత న్యూస్:భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు శనివారం సుందరగిరి గ్రామ పంచాయతీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో విజయకుమార్, ఐకేపీ క్లస్టర్ ఇంచార్జ్ సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ జంగ శిరీష రమణారెడ్డి మాట్లాడుతూ.. కుల, లింగ వివక్షలకు వ్యతిరేకంగా సావిత్రిబాయి పూలే చేసిన పోరాటం మరువలేనిదన్నారు. 1848లోనే పూణేలో బాలికల కోసం తొలి పాఠశాలను ప్రారంభించి, స్త్రీ విద్యా వ్యాప్తికి ఆమె పునాదులు వేశారని కొనియాడారు. అప్పటి సమాజం నుంచి ఎదురైన ఎన్నో అవమానాలను భరిస్తూ, భర్త జ్యోతిరావు పూలేతో కలిసి 52 పాఠశాలలను స్థాపించిన ధీశాలి ఆమె అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్యాక్స్ మాజీ చైర్మన్ జంగా రమణారెడ్డి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు ఎనగందుల లక్ష్మణ్, ఉప సర్పంచ్ మెడబోయిన రాజు,న్యాయవాది బాకం సంపత్, కక్కెర్ల రవీందర్, వంతడుపుల శ్యాంసుందర్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై దుష్ప్రచారాన్ని నమ్మవద్దు: ఓసీ సమాఖ్య

**జనవరి 11న హన్మకొండలో లక్ష మందితో 'ఓసీ సింహగర్జన'**




హుస్నాబాద్,జనత న్యూస్: రాజ్యాంగబద్ధంగా అమలవుతున్న 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై కొన్ని రాజకీయ శక్తులు చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని ఓసీ సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఐలినేని మల్లిఖార్జున రెడ్డి అన్నారు. శనివారం హుస్నాబాద్‌లో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు... ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పటిష్ట అమలు కోసం ప్రత్యేకంగా జాతీయ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఓసీలను ఆర్థికంగా, సామాజికంగా బలహీనపర్చాలని చూస్తున్న కుయుక్తులను తిప్పికొడతామని హెచ్చరించారు. నేటికీ రాజకీయ రిజర్వేషన్లు లేకపోవడం వల్ల ఓసీలు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని, జనాభా దామాషా ప్రకారం వారికి రాజకీయంగా రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఓసీ విద్యార్థులకు విద్యా, ఉద్యోగ పోటీ పరీక్షల్లో వయోపరిమితిని పెంచాలని, మిగిలిపోయిన ఈడబ్ల్యూఎస్ బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే ఆ వర్గాలతోనే భర్తీ చేయాలని వారు కోరారు. అలాగే సర్టిఫికెట్ జారీకి ఆదాయ పరిమితిని రూ.10 లక్షలకు పెంచాలని, టెట్ అర్హత మార్కులను 90 నుంచి 70కి తగ్గించాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన కోర్కెలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లేందుకు జనవరి 11న సాయంత్రం 3 గంటలకు హన్మకొండలోని ఆర్ట్స్ కాలేజీ మైదానంలో లక్ష మందితో 'ఓసీల సింహగర్జన' భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సభను జయప్రదం చెయ్యాలని కోరారు. అనంతరం సభకు సంబంధించిన గోడ పోస్టర్ను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు రేమిడి వెంకట్ రాం రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పాండు రంగం తదితరులు పాల్గొన్నారు.

# అక్షరాభ్యాస కార్యక్రమాల్లో పాల్గొన్న సర్పంచులు



జనత న్యూస్ బెజ్జంకి: మండలంలోని వడ్లూరు, దాచారం గ్రామాలలో అంగన్వాడి సెంటర్లలో శనివారం నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలలో ఆయా గ్రామాల సర్పంచులు పులి రమేష్ గౌడ్, బైరా మానస రాజేందర్ లు పాల్గొని విద్యార్థులకు అక్షరాభ్యాసము చేయించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించి మాట్లాడుతూ, ప్రభుత్వం ఇస్తున్న పౌష్టికి ఆహారాన్ని గర్భిణీ స్త్రీలు సద్వినియోగం చేసుకొని, తమ ఆరోగ్యంతో పాటు, బిడ్డ ఆరోగ్యాన్ని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ నాగరాణి, ఆయా గ్రామాల అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు, ఆశా కార్యకర్తలు, మహిళా సంఘాల వివోఏలు, ఉప సర్పంచ్ లు, బెజ్జంకి మరియా,దీటి బాల నర్సు, ఆయా గ్రామాల వార్డు సభ్యులు పులి శ్రీకాంత్ గౌడ్, మహంకాళి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కల్లెపెల్లిలో మోదీ సైకిళ్ల పంపిణీ



జనత న్యూస్ బెజ్జంకి: మండలంలోని కల్లెపెల్లి గ్రామంలో శనివారం ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అందిస్తున్న మోడీ కానుక కార్యక్రమంలో భాగంగా ఆయా పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో సైకిళ్లను విద్యార్థులకు అందించినట్లు మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కొలిపాక రాజు పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి కిషన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కర్వేద మైపాల్ రెడ్డి హాజరై విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కొలిపాక రాజు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బుర్ర వినీత్, వార్డు సభ్యులు ఒగ్గు కనకయ్య, బిజెపి నాయకులు బుర్ర మల్లేశం, గైని రాజు,కచ్చు సంపత్, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచిని సన్మానించిన గల్ఫ్ సేవా సమితి సభ్యులు



జనత న్యూస్ బెజ్జంకి : ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచిగా ఎన్నికైన వడ్లూరు గ్రామ సర్పంచ్ పులి రమేష్ గౌడ్ ను బేగంపేట గ్రామానికి చెందిన జాతీయ గల్ఫ్ సేవా సమితి ఉపాధ్యక్షులు బుర్ర తిరుపతి గౌడ్ శనివారం గల్ఫ్ సేవా సమితి సభ్యులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బుర్ర రవి, బుర్ర శ్రీనివాస్, గౌడుగు మల్లేశం, ఎర్రవెల్లి రాజు, బొల్లం మని, కుక్కల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# నవాబుపేటలో ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

**మహిళల నైపుణ్యానికి ప్రభుత్వ ప్రోత్సాహం: సర్పంచ్ గుల్ల రజిత రాజు**



చిగురుమామిడి,జనత న్యూస్:మండలంలోని నవాబుపేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, గ్రామపంచాయతీ, మండల గ్రామ సమాఖ్య సంయుక్త ఆధ్వర్యంలో మహిళల కోసం ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ గుల్ల రజిత రాజు మాట్లాడుతూ.. మహిళల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు, వారిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం మండల సమాఖ్య ద్వారా ఇలాంటి పోటీలు నిర్వహించడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేసిన ఆమె, అనంతరం విజేతలకు ప్రోత్సాహక బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి పాల్గొని మహిళలను అభినందించారు. వీరితో పాటు వార్డు సభ్యులు, మహిళా సమాఖ్య ప్రతినిధులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు, గ్రామానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పోటీలను విజయవంతం చేశారు.

